
# క్రైస్తవుడగుట :

## ఎందుకు ? ఏమిటి ? ఎలా ?



# లోపలి పేజీలలో.... - *Inside....*

నేను ఎందుకు చింతించాలి ? **Why Should I Care ?**

క్రైస్తవుడనగా ఏమిటి ? **What is a Christian ?**

"రక్షణ" అనగా ఏమిటి ? **What is "Salvation" ?**

నేను పాపినని భావించకుంటే ఏమిటి ? దాని గురించి నేనెందుకు చింతించాలి ?
**What if I don't feel like a sinner ? Why should I worry about it ?**

రక్షణ కొరకు నేనెంత చెల్లించాలి ? **How much will salvation cost me ?**

దేవుని రక్షణ యొక్క ఉచిత బహుమానమును నెనెలా స్వీరించగలమా ? **How do I receive the free gift of God's Salvation ?**

రక్షింపబడుటకు నేనేదైనా కార్యము చేయవలసిన అవసరము లేదా, నీటిలో బాప్తిస్మము పొందుము, పాపమను ఒప్పుకొనుము, మొదలగునవి ? **Don't I have to do some kind of work to be saved - Get Baptized in water, confess my sin, etc. ?**

నేను రక్షింపబడిన తరువాత పాపము చేసిన యెడల నా నిత్యజీవమును నేను పోగొట్టుకొనెదనా ?
**Do I lose my everlasting life if I sinaster I have been saved ?**

నా రక్షణను నేను పోగొట్టుకోకపోతే నేనెందుకు పాపము చేయుటను ఆపివేయాలి ?
**Why should I stop sinning if I cannot lose my salvation ?**

నా జీవితంలో అనేక భయంకర కార్యములను నేను చేసినాను, అయినప్పటికి నేను రక్షింపబడగలనా ?
**I have done many terrible things in my life. Can I still be saved** ?

రక్షింపబడినప్పుడు ప్రజలు మార్పు చెందెదరని వినియున్నాను. ఇది సత్యమేనా ?
**I have heard that people change when they are saved. Is this true ?**

అతడు / ఆమె చేసే సత్ క్రియలవలన ఒక రక్షింపబడిన వ్యక్తిని చెప్పగలమని నేను విన్నాను.
**I have heard that you can tell a saved person by the good works that he or she does.**

తదుపరి జీవితం ఏమిటి అని బైబిల్ చెప్పుచున్నదా ? **Does the Bible say what the next life will be like ?**

నిత్యజీవమనే దేవుని వరమును స్వీకరించకుంటే నాకేమి జరుగును ?
**What happens to me if I do not accept God's gift of eternal life ?**

యేసుక్రీస్తు మరణము నుండి లేచెననే ఆలోచన మరియు బైబిల్ "సత్యము" అన్న అభిప్రాయము నేను నమ్ముటకు కష్టతరముగా ఉంది. ఇప్పుడు నేను ఏమి చేయాలి ?
**The ideal that Jesus Christ was raised from the dead and the concept that the Bible is "The Truth" are hard for me to believe. What do I do now ?**

ఈ పుస్తకపు ప్రతిలో చదివిన కొన్ని విషయములు అంతకు ముందు నెనెన్నడు చూడలేదు.
**Some of the things I have just read in this booklet are things I have never seen before.**

## నేను ఎందుకు చింతించాలి ?
## Why Should I Care ?

రెండే రెండు విషయములు నిశ్చయమైనవి అనేది చాలా సర్వసాధారణమైన మాట, అవి-మరణం మరియు పన్నులు. మరణము తప్పింపరానిదైనప్పటికిని, ప్రజలు సహజముగా దానిని గురించి భయపడుతూ, ఎల్లప్పుడూ దానిని తప్పించుకొను మార్గములను ప్రయత్నిస్తుంటారు. కొంతమంది ధనికులు, వారిని చంపిన రోగమును భవిష్యత్ సమాజము నయము చేయుననే ఆశతో వారి శరీరమును ఘనీభవించుకొనుచున్నారు. కొంతమంది అయితే వయస్సు మల్లుటను నివారించు మందులను ఉపయోగించి మరికొన్ని సంవత్సరములు జీవించుటకు ప్రయత్నించుచున్నారు. క్రైస్తవ్యమైతే అద్భుతమైన నిత్య జీవము దొరుకుటకు సంబంధించి ప్రత్యేకమైన వాగ్దానములను చేస్తుంది. బైబిల్ అనేది సత్యమైనది మరియు మానవుడు నిత్యము జీవించుగలడు అనే ఒక చిన్న అవకాశము ఉంటే, దానిని ఒకసారి పరీక్షించాలనే బుద్ధిని ఇది కలిగించదా !

ఒకని జీవితం యొక్క ఇప్పటి మరియు ఇక్కడి శ్రేష్ఠత గురించిన ఇతర ప్రాముఖ్య విషయములు, ప్రజలు వారి **సంతోషము** కొరకు మరియు వ్యక్తిగత నెరవేర్పు కొరకు అధికమైన సమయమును మరియు అధిక ధనమును వ్యయపరుస్తూ, చాలా తరుచుగా సంతృప్తిని మరియు నిజమైన మనశ్శాంతిని పొందుకోలేకున్నారు. ఆస్థి, శారీరక దారుఢ్యము, సామాజిక గుర్తింపు, విరామ సమయము, విశాల తెరతో కూడిన దూరదర్శినిలు మరియు బెర్ముడాలోని విరామ కాలములు అవిశ్రాంత మానవ ఆత్మకు స్థిరంగా ఉండే సంతృప్తిని ఇచ్చుటలో విఫలమైనవి. నిజమైన ప్రేమ, సంతోషము, సమాధానము మరియు ఇటువంటి ఇతర ఆశించదగిన మరియు గ్రాహ్యము కాని విషయములను కనుగొనుటకు మార్గములు ఉండినట్లయితే, ఇది ఈ జ్ఞానమును వెదకాలనే బుద్ధి కలిగించదా ! **యేసుక్రీస్తు** ద్వారా దేవునితో సంబంధమును ఎలా అభివృద్ధి చేసుకోవాలో అని నేర్చుకొను వారికి, ఈ విషయములు ప్రతిదినపు నిజముగా మారగలదని క్రైస్తవ్యము ధైర్యముగా ఈ మాటను తెలియజేస్తుంది.

## క్రైస్తవుడనగా ఏమిటి ?
## What is a Christian ?

బైబిల్ పరముగా, క్రైస్తవుడనగా, "రక్షింపబడిన" ఒకడు "తిరిగి జన్మించినవాడు" అనికూడా పిలువబడుతుంది. నీ మొదటి జన్మముతో – ఈ లోకములోనికి జన్మించినపుడు – నీవు పాపపు స్వభావముతో జన్మించినావు. ప్రజలు ఎందుకు పాపము చేయుచున్నారో అనుటకు ఇది ఒక పెద్ద కారణము. నీవు క్రీస్తుని ప్రభువునిగా ఒప్పుకొని మరియు ఆయనను దేవుడు **మరణము నుండి లేపెనని** విశ్వసించినపుడు, నీవు క్రైస్తవుడవు అగుదువు; నీవు "తిరిగి జన్మించి" దేవుని కుటుంబము యొక్క సభ్యుడవు అగుదువు. నీ యొక్క "నూతన జన్మము"తో దేవుని మరియు క్రీస్తు యొక్క **నీతి** స్వభావము అనే నూతన స్వభావమును పొందుకొనెదవు.

## "రక్షణ" అనగా ఏమిటి ?
## What is "Salvation" ?

నిత్యజీవపు బహుమానమును స్వీకరించుట వలన నిత్య మరణము నుండి "విడిపించబడిన" వారిని సూచించుటకు "రక్షింపబడిన"వారు" అనే పదమును బైబిల్ ఉపయోగిస్తుంది.

ఈత రాని ఒక వ్యక్తి నీటిలో పడినప్పుడు "నన్ను రక్షించండి" అని కేకలు వేయును. అది "కాపాడండి" అని అర్ధమునిచ్చును. "రక్షింపబడుట" అనగా అదే. నిత్య మరణము నుండి "విడిపించబడుట" అనేది దీని అర్ధము.

ప్రతి మానవుడు పాపము మరియు మరణములోనికి జన్మించి దేవుని ధర్మశాస్త్రమును మీరుట వలన దేవుని విరోధముగా పాపము చేయుచున్నాడు. కాబట్టి ప్రతి మానవుడు ఆ పాప శిక్ష నుండి విడిపంచబడవలసిన (రక్షింపబడవలసిన) అవసరము ఉంది. రోమా 6:23 చెప్తుంది. పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము, క్రీస్తు యేసునందు నిత్యజీవము......" నీ పాపములు నీకు మరణమును సంపాదించినవి, కాని పాపము మరియు మరణపు శక్తి నుండి విడుదల **యేసు క్రీస్తు** ద్వారా దొరుకును.

**నేను పాపినని భావించకుంటే ఏమిటి ? దాని గురించి నేనెందుకు చింతించాలి ?**

**What if I don't feel like a sinner ? Why should I worry about it ?**

నీవు నిజాయితీగా ఉండినట్లయితే నీవు పాపిగా భావించకపోయిననూ, నీగురించి మరియు నీ చుట్టూ ఉన్న లోకము గురించి ప్రాథమికంగా ఏదో ఒకటి పొరబాటుగా ఉండినట్టు నీవు గమనిస్తావు.

ఏది చేయుటకు సరి అయినదో మన అందరికి తెలిసినప్పటికిని, దానికి ప్రకారము జీవించలేకపోవటమును మనం అందరం అనుభవిస్తాము. బుద్ధిలేని స్వనాశనపు ప్రవర్తన వలన మనము మరియు ఇతరులు పట్టబడినట్టుగా మనము చూసినప్పటికి మనము దానిలోనే కొనసాగుతాము. ఇటువంటి అనుభవమునే బైబిల్ ప్రత్యక్షముగా "పాపము" లేక దేవుని నుండి ఎడబాటు, దేవునికిని మరియు ఆయన చిత్తమునకు మరియు హృదయమునకు అవిధేయత అని చెప్పుచున్నది. కాబట్టి నీవు పాపివి అని అనుకొన్నా, అనుకోకపోయినా, నీవు పాపపు వ్యాధిని కల్గియున్నావు. **యేసుక్రీస్తు యొక్క పాపప్రాయశ్చిత్తపు కార్యము** వలన టీకా వేయబడినంత వరకు దాని నుండి తప్పించుకోలేవు. ఇతర మతములు పాపపు నిజమును తృణీకరించవచ్చు లేక దానికి న్యాయబద్ధ ప్రాయశ్చిత్తమును ఇవ్వలేకపోవచ్చు.

**రక్షణ కొరకు నేనెంత చెల్లించాలి ?**

**How much will salvation cost me ?**

ఎంతయు చెల్లించనవసరము లేదు. ఎందుకు ? అది ఇంకొకరి వలన చెల్లించబడినది. నీవు ఎన్నడైనా ఒక బహుమానమును పొందినావా ? ఏమియు చెల్లించలేదుకాదా ? ఎందుకు ? ఎవరో ఒకరు దాని వెలను చెల్లించినారు. నీవు చేయవలసిందంతా, ఆ బహుమానమును స్వీకరించుటమే.

అలాగేననే, రక్షణ వరము కూడా చెల్లించబడింది. యేసుక్రీస్తు తన జీవితము ద్వారా మన రక్షణ కొరకు వెల చెల్లించినట్టుగా లేఖనములు స్పష్టము చేస్తున్నవి. ఈ లోకములో బాగా తెలిసిన బైబిల్ వచనం "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచువాడు నశింపక నిత్య జీవము పొందునట్లు **ఆయనను అనుగ్రహించెను"** (యోహాను 3:16) నీవు చూడు, పాపము వలన వచ్చు జీతము మరణము, ఆ ఋణమును చెల్లించుటకు క్రీస్తు మరణించెను. దేవుడు తన అద్వితీయ కుమారుడైన యేసు క్రీస్తును నిత్య జీవము పొందులాగున ఆయన మరణించెను.

రక్షణ నీకు "బహుమానం"గా వచ్చును. పైన చెప్పబడిన రోమా 6:23ను గుర్తించుకో? అది చెప్పుచున్నది ?

"దేవుని **కృపావరము,** నిత్యజీవము....". రోమా 6:23 వచనం మాత్రమే రక్షణ ఒక బహుమానంగా పిలువటలేదు. రోమా 5:15-17 "వరము" అన్న పదము ఐదు సార్లు వాడబడినది. నీవు ఒక బహుమానం కొరకు పని చేయవు - అది ఉచితంగా ఇవ్వబడినది. దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడు. కాబట్టి రక్షణ వరము మరియు నిత్య జీవము నీకు ఇవ్వబడింది. దేవుడు నిన్ను ఎందుకు ప్రేమించాలి ?

ఎందుచేతనంటే, ఆయన ప్రేమైయున్నాడు మరియు **ఆయన నిన్ను సృష్టించాడు.** నీవు ఆయనతో నిత్యత్వంలో గడపాలని ఆయన ఆశించుచున్నాడు కాని అది నీ ఇష్టము మరియు నీ తీర్మానము నీవు కోరినట్లయితే క్రీస్తు ద్వారా నిత్యజీవమును కల్గియుండవచ్చు.

**దేవుని రక్షణ యొక్క ఉచిత బహుమానమును నెనెలా స్వీరించగలమా ?**

**How do I receive the free gift of God's Salvation ?**

దీని విషయమై లేఖనము స్పష్టంగా ఉంది. నీవు రక్షింపబడాలని దేవుడు నిజంగా ఆశించినాడు కాబట్టిచ సూచనలను చాలా సులభతరం చేసినాడు.

**రోమా 10:9**

"యేసు ప్రభువు" అని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడగలవు.

చాలా సులభం, హు ? ఇది నిజము ఇది ఒక బహుమానం ఇది యేసుక్రీస్తు వలన చెల్లించబడి, ఇప్పుడు నీకు ఇవ్వబడుతున్నది. పొందుకొనుట కష్టతరమైతే, అది ఎటువంటి "బహుమానము"?. నిర్వచనముచే, బహుమానములు స్వీకరించుటకు సులభమైనవి. రక్షణ అనేది చాలా చాలా ప్రాముఖ్యమైనది, కాబట్టి దేవుని సూచనలను మనము అర్ధము చేసుకొనుటలో నిశ్చయిలుమై ఉండాలి. రక్షింపబడుటకు, యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొనాలి.

ఒప్పుకొనుట అనగా ఏమిటి ? బైబిల్ దేనినైతే స్పష్టంగా ధృవీకరిస్తుందో దానిని నీవు చెప్పటము; యేసు ప్రభువు అనగా ఆయన నీ పాపముల కొరకు మరణించెనని మరియు మరణం నుంచి లేపి **తండ్రి కుడి పార్శ్వమునకు** ఉన్నతంగా హెచ్చింపబడెనని అర్ధము. నీ నోరు తెరచి ఎన్నడైన "యేసుప్రభువు" అని చెప్పినావా ? నీకు తెలుసా, చాలామంది ప్రజలు యేసు ప్రభువు అని అనుకుంటారు, గాని ఆ ఆమాటను వారు ఎన్నడు చెప్పలేదు. ఇప్పుడే నీ వెందుకు చెప్పకూడదు ? "యేసు ప్రభువు" అని చెప్పు.

యేసు ప్రభువని నీవు ఒక్కసారి చెప్పినట్లయితే, రోమా 10:9 చెప్పుచున్నది, యేసుని దేవుడు మృతులలో నుండి లేపెనని నీ హృదయ మందు విశ్వసించవలెను. నీ హృదయమందు విశ్వసించటం అంటే ఏమిటి ? నిజముగా నమ్ముట అని అర్ధము అది కష్టమా ? కాదు, ఎంత మాత్రమును కాదు. నీవు ఎన్నడూ జార్జ్ వాషింగ్టన్‌ను చూడకపోయినా, అతను అమెరికా రాష్ట్రములకు మొదటి అధ్యక్షుడు అని నీవు నమ్మవచ్చు. అదే ప్రకారము దేవుడు యేసుని మృతులలో నుండి లేపెనని విశ్వసించుటకు చాలాచాలా సాధికారమైన కారణములు కలవు. ఒక్కసారి యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, **ఆయయను దేవుడు మృతులలో నుండి లేపెనని** నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడిన వాడవు.

రక్షణ చాలా సులభతరము, ఎందుచేతనంటే, మానవులందరూ రక్షింపబడవలెనని దేవుడు ఆశించినాడు (1 తిమో 2:4), మరియు దేవుడు దానిని ఉచిత బహుమానముగా ఇచ్చుచున్నాడు.

రక్షణ పొందుటకు చాలా సులభతరమైనదని, దానిని విశ్వసించుట ద్వారా, లేక నమ్ముట వలన పొందుకొనవచ్చునని క్రొత్త నిబంధనలోని చాలా వచనములు చూపించుచున్నవి. "యేసునందలి విశ్వాసము" అనే మాటను బైబిల్ విరివిగా వాడుచున్నది. "విశ్వాసము" బైబిల్ సంబంధపదమై "నమ్మకము" అనే అర్ధముగలది. అనగా, యేసు నందలి విశ్వాసముంచుట అనగా ఆయన యందు నమ్మకముంచటము, ఆయన కార్యము నిన్ను రక్షించుటకు సరిపడేది అని నమ్మటము.

రక్షణ విశ్వాసము వలన కలుగును అని తెలియజేసే కొన్ని లేఖనములు క్రింది ఇవ్వబడినవి.

**రోమా 3:22**

"అది యేసుక్రీస్తునందలి విశ్వాసమూలమైనదై, నమ్మువారికందరికి కలుగుదేవుని నీతియైయున్నది (నీతి అనగా దేవుని యెదుట సరిగా ఉన్న స్థితి, యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, ఆయన మఋతులలో నుండి లేపబడెనని విశ్వసించి, నీ పాపమునకు వెల చెల్లించబడినది అని నమ్మినప్పుడు నీవు దేవునితో "సరి"గా ఉంటావు. కాబట్టి విశ్వసించుట (నమ్ముట) వలన నీతి కలుగునని బైబిలం చెప్పుచున్నది. రక్షింపబడిన ప్రజలు అందరూ దేవుని దృష్టిలో **నీతిమంతులు**)

**రోమా 3:26**

దేవుడు "యేసునందలి విశ్వాసము గలవానిని నీతిమంతునిగా తీర్చువాడు" "నీతిమంతునిగా తీర్చబడుట" అనేది న్యాయసంబంధ పదము. యేసు మన పాపములకు వెల చెల్లించెను, కాబట్టి మనకు విరోధముగా ఏ పాపమును లేదు కావునా మనము దేవుని దృష్టిలో "నీతి మంతులము". నీతిమంతులుగా తీర్చబడుట అన్న నిర్వచనమును గుర్తించుకొనుటకు ఒక మంచి మార్గము, నేనన్నడు పాపము చేయలేదనినట్టుగా అనుకోవటము.

**రోమా 3:28**

"విశ్వాసము వలననే మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారు"

**రోమా 5:1**

"…. విశ్వాస మూలమున మనము నీతిమంతులుగా తీర్చబడినాము"

**రోమా 9:30**

"…. విశ్వాస మూలమైన నీతిని పొందిరి"

**రోమా 10:4**

"విశ్వసించు ప్రతివానికి నీతికలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు"

**గలతీ 2:15**

"(మనము)…. మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసము వలననే గాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడిగా తీర్చబడడని యెరిగి."

అనేక వచనములను చెప్పవలసిన్రీ అవసరము లేదు. విషయమేమగా – రక్షింపబడుటను దేవుడు సులభతరము చేసినాడు. ఒకసారి తన ప్రయాణములో, అపో. పౌలు చెరలోనికి వేయబడినాడు. ఏ మానవుడైనా అడగగలిగే ఒక ప్రాముఖ్యమైన ప్రశ్నను చెరసాల అధిపతి పౌలును అడిగినాడు

"రక్షింపబడుటకు నేనేమి చేయాలి ?" (అపో 16:30)

పౌలు జవాబు చాలా క్లుప్తము మరియు సూటి అయినది :

"యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవు రక్షింపబడుదువు" (అపో 16:31). 2000 సంవత్సరముల క్రితము చెరసాల అధిపతి కొరకైనదే నీ విషయములలోనూ నా విషయములో సత్యము ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవు రక్షింపబడుదువు.

రక్షింపబడుటకు నేనేదైనా కార్యము చేయవలసిన అవసరము లేదా, నీటిలో బాప్తిస్మము పొందుము, పాపమను ఒప్పుకొనుము, మొదలగునవి ?

**Don't I have to do some kind of work to be saved - Get Baptized in water, confess my sin, etc. ?**

లేదు. క్రీస్తు నీ రక్షణ కొరకు వెల చెల్లించినాడు. అది నీకు బహుమానముగా ఇవ్వబడుచున్నది. విశ్వాసము వలన నీవు రక్షణను పొందుకొనెదవని బైబిల్ స్పష్టముగా చెప్పుచున్నది. రక్షణ క్రియల మూలముగా సంపాదించబడదని కూడా ప్రత్యేకంగా చెప్పుచున్నది.

**ఎఫెసి 2:8 మరియు 9**

**(8).** మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే –

**(9).** అది **క్రియల వలన కలిగినది** కాదు, గనుక ఎవ్వడును అతిశయపడవీలులేదు.

ఈ వచనము చాలా స్పష్టమైనది. నీ **విశ్వాసము** ద్వారా దేవుని కృపవలన నీవు రక్షింపబడినావని ఇది స్పష్టంగా తెలియజేస్తుంది. అనగా, నీవు క్రీస్తునందు విశ్వాస ముంచినపుడు, దేవుడు తన కృపచే నిన్ను రక్షిస్తాడు. ("కృప" దేవుని నుండి వచ్చే యోగ్యతకు మించిన దేవుని అనుగ్రహము). రక్షణ దేవుని వరమే కాని క్రియల వలన కలిగినది కాదు. అని ఆ వచనం కొనసాగుతుంది.

రక్షణ అనేది దేవుని కృపా వరమని, అది క్రియల వలన కలిగినది కాదు" అని చాలా మంది క్రైస్తవులు గుర్తించరు. రక్షింపబడుట కొరకు వారు తప్పక సంఘమునకు వెళ్లవలెనని లేక నాట్యం చేయకూడదని, మద్యం త్రాగని ఒక సంపూర్ణ జీవితమును జీవించాలని నేర్పించబడుతున్నారు. అది రక్షణ కొరకు బైబిల్ చెప్పుచున్నది కాదు. "నీవు రక్షింపబడుటకు సంఘమునకు వెళ్లవలెనని" చెప్పే వచనమును ఏ ఒక్కడును కనుగొనలేడు, ఎందుకంటే అలాంటి వచనము ఏదియు లేదు. లేక నీవు రక్షింపబడుటకు నీవు సంపూర్ణ జీవితమును జీవించాలని చెప్పే వచనములు కూడా లేవు. రక్షణ ఒక వరము – దానిని క్రియల వలన సంపాదించుకోలేవు. క్రీస్తు యొక్క కార్యము నందలి విశ్వాసము ద్వారా నీవు పొందుకొనెదవు. మనము రక్షింపబడవలసిన వారము కాబట్టి దేవుడు రక్షించును, కాని దానిని మనము సంపాదించినాము అని లేక దానికి యోగ్యులమని కాదు.

యేసు ప్రభువని ఎన్నడు ఒప్పుకొనని మరియు ఆయన పునరుత్థానమును విశ్వసించక సత్ క్రియలు చేయుచున్నావారు అనేకమంది ఉన్నారు. నీవు మంచి వ్యక్తివి అయితే, దేవుడు నీకు నిత్యజీవమునిచ్చును అని బోధించబడుచున్నారు. ఎఫెసి 2:8 మరియు 9లో

మనము చదివిన ప్రకారము సత్ క్రియలు రక్షింపజాలవని బైబిల్ స్పష్టపరుస్తున్నది. మంచి క్రియలు చేయటము లేక "మంచి వ్యక్తి" గా ఉండటము అద్భుతమైనదైనప్పటికిని, అది నీకు రక్షణను ఇవ్వదు. రక్షింపబడని వ్యక్తి పాపములో మృతుడని (ఎఫెసి 2:1), "మృతుడైన" ఏ ఒక్కడు ఏ సత్ క్రియను చేయలేడని బైబిల్ చెప్పుచున్నది. అతడు మొదట నూతన జన్మము ద్వారా జీవమును పొందుకోవాలి, అప్పుడు అతడు దేవుని కొరకు పని చేయగలడు. నిత్యజీవమును ఎలా పొందుకోవాలో ఊహించవద్దు. రక్షణ మార్గమును చూపించుట కొరకు దేవుడు బహిరంగంగా ఆయన మాటను ఇచ్చెను, మరియు యేసు చెప్పెను. "....నేనే మార్గమును, సత్యమును మరియు జీవమును ...." యేసు ద్వారా నీవు తండ్రి యొద్దకు రమ్ము.

నేను రక్షింపబడిన తరువాత పాపము చేసిన యెడల నా నిత్యజీవమును నేను పోగొట్టుకొనెదనా ?

**Do I lose my everlasting life if I sinaster I have been saved ?**

నీ సత్ క్రియల వలన నీవు రక్షింపబడనేరవు, మరియు నీవు పాపము చేసే **నీ రక్షణను పోగొట్టుకోలేవు.** నీ రక్షణ మరియు నీ నిత్యజీవము దేవుని నుండి వరములు. దేవుడు ఎన్నడూ ఆయన రక్షణ వరమును వెనుకకు తీసుకొనడు. బైబిల్ దీని విషయమై చాలా స్పష్టంగా ఉంది. అది చెప్పచున్నది. "దేవుడు తన కృపావరముల విషయములోను, పిలుపు విషయములోను పశ్చాత్తాపపడడు" (రోమా 11:29) క్రొత్త నిబంధన అనే వర్తమానపు అనువాదములో, ఈ వచనము చాలా శక్తివంతంగా అనువందించబడింది. "దేవుని వరములు మరియు పిలుపు పూర్తి అభయము కలవి – అవి ఎన్నడూ రద్దు చేయబడనవి, కొట్టివేయబడనవి."

నీవు పాపము చేస్తే, నీవు రక్షణను పోగొట్టుకొంటావు మరియు నీవు దానిని మరళా ఇంకొకసారి పొందుకోవాలని చాలా మంది బోధిస్తుంటారు. కాని అది సత్యము కాదు. నీవు **నీ రక్షణను పోగొట్టుకొనజాలవు.** అనే నిశ్చయత నీవు కలిగియుండాలని దేవుడు ఆశిస్తున్నాడు, కావునా ఈశాశ్వతను గురించి బైబిల్ అనేక రీతులుగా ఒక్కానిస్తుంది.

- నీవు చూసిన విధంగా మాటికి మాటికి రక్షణ ఒక "వరము"గా పిలువబడుతుంది, దేవుడు తన వరముల విషయమై ప్రశ్చాత్తపపడడని బైబిల్ ప్రత్యేకంగా చెప్పుతుంది.

- రక్షణ కొరకైన పదము "మరళా జన్మించటము" లేక "నూతన జన్మము" (1పేతురు 1:3 మరియు 23) జన్మము శాశ్వతమైనదని మన అందరికి తెలియును. ఒక్కసారి నేను జన్మిస్తే, నా తల్లికిని మరియు తండ్రికిని నేను ఎప్పటికిని బిడ్డనే నేను భయంకరమైన బిడ్డనే అయినా, మరియు నా తల్లిదండ్రులు నన్ను నిజముగా ఇష్టపడకపోయినను, పుట్టుక శాశ్వతము. మనము ఏవిధంగా ప్రవర్తించినా, దేవుడు మనలను ప్రేమించునని క్రైస్తవులు తెలుసుకొనవలెనని ఆయన ఆశిస్తున్నాడు. కాబట్టి మనము రక్షింపబడినప్పుడు ఏమిటి జరుగునో దానిని "జన్మ" అన్న పదమును దేవుడు ఉపయోగించుచున్నాడు. జన్మము ఒక్కసారే జరుగుతుంది. అది ఎన్నటికికి కొట్టివేయబడదు.

- నీ రక్షణకు ఇంకొక పదము "దత్తత" నీవు దేవుని కుటుంబంలోనికి "జన్మించినట్టుగా" చెప్పినప్పుడు, నీవు "దత్తత" చేయబడినావని దేవుడు చెప్పినప్పుడు మొదట నీకు ఆశ్చర్యము కలుగవచ్చు. ఈ ప్రశ్నకు జవాబు రోమా ధర్మశాస్త్రములోనూ మరియు క్రొత్త నిబంధన వ్రాయబడిన కాలమునాటి సంస్కృతిలో ఉన్నది రోమా ధర్మశాస్త్రము ప్రకారము, రోమా కుటుంబంలోనికి దత్తత శాశ్వతమైనది, కాని సహజంగా పుట్టిన బిడ్డ తనదికాదని చెప్పవచ్చు. కాబట్టి, రోమా ప్రజలకు వ్రాయుటలో (రోమా, ఎఫెసి మరియు గలతీయులకు పత్రికలలో), దేవుడు "దత్తత" అన్న పదమును వారి రక్షణ స్థిరమైనదని ఎలా నిశ్చయంగా అర్ధం చేసుకొనవలెనని ఉపయోగించినాడు. (ఇంకను తెలుసుకొనుటకు **దేవునిచే దత్తతను** చదవండి)

- నీవు రక్షింపబడినపుడు దేవుడు నీ అంతరంగంలో ఆయన వరమైన **పరిశుద్ధాత్మను నీకు అనుగ్రహించును.** ఇది ఆత్మ కావునా నీలో ఉండినట్లుగా నీవు భావించలేవు గాని నీవు ఆయన బిడ్డవని మరియు దాని తరువాత పరిశుద్ధాత్మచే ముద్రింపబడుటను గురించి ఎఫెసి పత్రిక చాలా స్పష్టంగా తెలియజేస్తుంది.

  **ఎఫెసి 1:13 మరియు 14**

  (13). మీరును సత్య వాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి వాగ్దానము చేయబడిన ఆత్మ చేత ముద్రించబడితిరి

  (14). ఎ (అది)...... మన స్వాస్థమునకు సంచకరువుగా ఉన్నాడు.... ఆ వచనములను మరియొకసారి చదవండి. అవి ఎంతో ధనవంతమైనవి. మీరు దేవుని వరమైన ఆత్మచేత ముద్రింపబడితిరి. అని బైబిల్ చెప్పుచున్నది. కాబట్టి మీరు ముద్రింపబడితిరి.

నీవు పాపము చేస్తే దేవుని యొక్క రక్షణ "నష్టమవ్వదు" నీవు విశ్వసించినపుడు ముద్రింపబడితివి, అది ప్రభువుతో నీ "స్వాస్థమైన" నిత్యజీవము యొక్క "పూచీకత్తు".

నీ రక్షణ స్థిరమైనది మరియు నీవు దానిని పోగొట్టుకొనలేవు కాబట్టి, నీవు ఆయన బిడ్డవని దేవుడు చెప్పుచున్నాడు ! "మనము దేవుని పిల్లలముగా పిలువబడుటకు మన మీద తండ్రి చూపిన ప్రేమ ఎంత గొప్పది ! ప్రియ స్నేహితులారా, మనము ఇప్పుడు దేవుని పిల్లలము...." (1యోహాను 3:1 మరియు 2ఎ). ఒకరోజు దేవుని బిడ్డగా ఉండి మరియు మరుసటి రోజు దేవుని బిడ్డ కాకపోవటము నిశ్చయంగా జరుగదు.

మనం ప్రతిరోజూ మాట్లాడే మాటల ద్వారా దేవుడు మనతో మాట్లాడుటకు యెంచుకొనినాడు, మరియు పిల్లలు ఒక కుటుంబమునకు స్థిరమైన చేర్పు అని మన అందరికి తెలుసు. ఒకరోజూ కుటుంబములో పిల్లలను కలిగి మరుసటి రోజూ వారు లేక పోవటమును ఎవరునూ కల్గియుండరు. మన మానవ కుటుంబముల వలె దేవుని కుటుంబము కూడాను అదే సత్యమును కల్గియుండి నీవు ఆయన కుటుంబంలో స్థిరమైన వాడవనే దానిని చెప్పుటకు దేవుడు నిన్ను ఆయన బిడ్డ వని పిలుచుచున్నాడు. అందువలననే అవిశ్వాసులు దేవుని "పిల్లలు" అని పిలువబడుటలేదు – వారు కుటుంబములో భాగము కాదు. పిల్లలు వారిలో తండ్రి "బీజము"ను కల్గియుంటారు క్రైస్తవులు "అక్షయబీజము" నుండి పుట్టినవారు (1పేతురు 1:23) బైబిల్ చాలా స్పష్టము : నీవు రక్షింపబడితే నీవు దేవుని కుటుంబంలోనికి జన్మించినావు, నీవు శాశ్వతంగా దత్తత చేయబడినావు, నీవు పరిశుద్ధాత్మచే ముద్రింపబడితివి మరియు దేవుడు నిన్ను ఆయన బిడ్డగా పిలుచుచున్నాడు.

**నా రక్షణను నేను పోగొట్టుకోకపోతే నేనెందుకు పాపము చేయుటను ఆపివేయాలి ?**
**Why should I stop sinning if I cannot lose my salvation ?**

అది మంచి ప్రశ్న మరియు దానికి మంచి జవాబు కలదు. మొదటిగా, పాపభరిత జీవితంలో జీవించువాడెవడైననూ, వాడు "పాపమునకు" దాసుడగును (రోమా 6:16) పాప జీవితంలో జీవించు ప్రజలు, అపరాధ భావంతో, నిరాశ మరియు అసంతోషముతో జీవించువారు. **పాపపు నియంత** నుండి తప్పింపబడాలని ఆశించాలి.

రెండవది, నీవు క్రీస్తుతో ఐక్యపర్చబడినావు, సాధ్యమైనంత సాన్నిహిత్యంతో ఆయనతో పోల్చబడుదువు. అనగా నీవు క్రీస్తుతో సిలువ వేయబడియున్నావు, నీవు ఆయనతో **మరణించినావు** నీవు ఆయనతో **పాతి పెట్టబడితివి,** మరణము నుండి ఆయనతో లేపబడితివి, ఆయనతో ఆరోహణమై దేవుని కూడి పార్శ్వమున కూర్చుండ పెట్టబడినావు (రోమా 6:1–10 ఎఫెసి 2:6). అవిధంగా క్రీస్తుతో కలుపబడి, మన దైనందిక జీవితంలో పాపముతో కలుపబడుటలో ఎందుకు కొనసాగిస్తాము ?

మూడవది, ఒక వరమును నీకిచ్చిన వానికి కృతజ్ఞత కలిగి యుండటము సరిఅయినది మరియు మంచిది. దేవుడు మరియు ఆయన కుమారుడు అన్నిటికంటే గొప్పవరమైన – నిత్యజీవమును నీకు అనుగ్రహించినారు. దానికి ప్రతిగా నీవు వెనుకకు ఇవ్వగలిగే గొప్ప వరమేమిటంటే వారి సేవలో నీ జీవితమును గుడుపుట.

నాలుగువది, దేవుని ఎరుగని అనేక ప్రజలు ఉన్నారు మరియు అన్నిటిని మించి రక్షణ అవసరమును కల్గియున్నారు. ఏరోజైనా వారు మరణించి నిత్యజీవము నుండి తప్పిపోవచ్చు. అది ఎంత భయంకరమైన నష్టముగా ఉండును! దేవుని నుండి మరియు సంఘము నుండి ప్రజలను త్రిప్పి వేయు ఒక విషయమేమిటంటే, వేషదారణ. నీవు క్రైస్తవుడవైతే **అటువంటి వానిగా జీవించకు,** విశ్వాసయేతరులు క్రీస్తు యొద్దకు వచ్చుటను నీవు మరింత కష్టతరము చేయుదువు.

ఐదవది ఈ జీవితములో నీవు ఏవిధంగా జీవిస్తావో మరియు నీవు ఎలా సేవిస్తావో అనేది దేవుని రాజ్యములో నీ భవిష్యత్ జీవితంలో ఎలా దేవుడు ప్రతిఫలమిచ్చునో అనే దానిని నిర్ధేషించును. క్రీస్తు ఈ భూమి మీదకి మరళా వచ్చి ఒక రాజ్యమును స్థాపించును ("సాత్వికులు....భూమిని స్వతంత్రించుకొందరు"), మరియు ఆ రాజ్యములో ఉన్న వారందరు ఒకే **ప్రతిఫలములను** కలిగియుండరు. చాలా వచనములు ఈ సత్యమును దృఢపరుస్తున్నవి.

**మత్తయి 16:27**

మనుష్యకుమారుడు తన తండ్రి మహిమ గలవాడై తన దూతలతో కూడా రాబోవుచున్నాడు. అప్పుడాయన ఎవని క్రియల చొప్పున వానికి ప్రతిఫలమిచ్చును.

1. **కొరింథీయులకు 3:12-15**

(12). ఎవడైననూ ఈ పునాది మీద బంగారము, వెండి, వెలగల రాళ్ళు, కఱ్ఱ, కొయ్యకాలు మొదలైన వాటితో కట్టిన యెడల

(13). వానివాని పని కనబడును, ఆ దినము దానిని తేటపరుచును, అది అగ్ని చేత బయలుపరచబడును, మరియు వాని వాని యెట్టిదో దానిని అగ్నియే పరిక్షించును.

(14). పునాది మీద ఒకడు కట్టిన పని నిలిచిన యెడల వాడు జీతము పుచ్చుకొనును.

2. **కొరింథీయులకు 5:10**

ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున, అవి మంచివైననూ సరే, చెడ్డవైననూ సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మన మందరమును క్రీస్తు న్యాయపీఠము యెదుట ప్రత్యక్షము కావలెయును.

**కొలస్సీ 3:23-25**

(23). ప్రభువు వలన స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని యెరుగుదురు గనుక మీరేమి చేసినను అది మనుష్యుల యెరుగుదురు గనుక మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువ నిమిత్తమని మనస్ఫూర్తిగా చేయుడి

(24). మీరు ప్రభువవైన క్రీస్తుకు దాసులైయున్నారు.

(25). అన్యాయము చేసిన వానికి తాను చేసిన అన్యాయము కొలది మరల లభించను, పక్షపాతముండదు.

ఇప్పుడు క్రైస్తవులు ప్రభువుకొరకు చేసిన దానిని బట్టి క్రీస్తు యొక్క భవిష్యత్ రాజ్యములో ప్రతిఫలము పొందెదరని స్పష్టంగా చెప్పె ఈలాంటి వచనములు అనేకము కలవు. ఇప్పుడు నీవు కష్టపడి పనిచేస్తే **భవిష్యత్ రాజ్యములో** అధికంగా ప్రతిఫలము పొందెదవని బైబిల్ హెచ్చరిస్తుంది.

**నా జీవితంలో అనేక భయంకర కార్యములను నేను చేసినాను, అయినప్పటికి నేను రక్షింపబడగలనా ?**
**I have done many terrible things in my life. Can I still be saved ?**

ప్రతివ్యక్తి పాపము చేసెనని దేవుని వాక్యము స్పష్టము చేస్తుంది. రోమా 3:23 చెప్పుచున్నది. "అందరూ పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు". పాపము విషయము దగ్గరకు వచ్చేసరికి, అందరి ప్రజల నిమిత్తము దేవుడు ఒకే అభిప్రాయంను కల్గియున్నాడు. "నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు, గ్రహించువాడెవడును లేడు, దేవుని వెదకు వాడెవడును లేడు అందరును త్రోవతప్పి యేకముగా పనికిమాలిన వారైరి. మేలు చేయువాడెవడును లేడు, ఒక్కడైనను లేడు" (రోమా 3:10-12)

మనమందరము పాపులము - దేవుడు ప్రజలగురించి నిజమును కల్గియున్నాడు.

"క్రీస్తు అందరి కొరకు మరణించెను హంతకులను గురించి తప్ప లేక **వ్యభిచారులను** మినహాయించి క్రీస్తు అందరిక కొరకు మరణించెను. బైబిల్ ఎన్నడూ ఇటువంటి వాక్యములను చెప్పుటలేదు".

".... ఆయన యందు విశ్వసించు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16) అని బైబిల్ స్పష్టంగా తెలియజేస్తుంది.

అపోస్థలుడైన పౌలు క్రైస్తవులలో ఒక్కడు అవ్వకముందు వారిని హింసించెను మరియు చంపెను కావునా "పాపులందరిలో ముఖ్య పాపి"నని ఆయనను గురించి వివరించుచున్నాడు. నిజముగా దేవుని ప్రజల యొక్క హంతకుడిగా, నైతికంగా మానవులందరిలో నీచమైనవాడు. దేవుని కనికరము మరియు దీర్ఘశాంతము నిమిత్తము పౌలు గొప్ప ఉదాహరణము, ఆయన వంటి మనుష్యుడు రక్షింపబడగలిగితే, ఎవరైననూ రక్షింపబడగలరు.

**రక్షింపబడినప్పుడు ప్రజలు మార్పు చెందెదరని వినియున్నాను. ఇది సత్యమేనా ?**
**I have heard that people change when they are saved. Is this true ?**

నీవు రక్షింపబడినపుడు ఒక అద్భుతమైన ఆత్మీయ **రూపాంతరము** నీ జీవితంలో కలుగుతుంది. ఎలాగైననూ మార్పులు స్వతహాగా నీ మనస్సులో లేక నీ ప్రవర్తలో కలుగవు. నీవు ఆయనతో కల్గియుండిన సంబంధంను బట్టి మరియు నీవు దేవుని నుండి పొందిన దానిని బట్టి మార్పు కలుగుతుంది.

- నీవు రక్షింపబడినప్పుడు, నీవు
- దేవుని బిడ్డ వగుదువు
- **పరిశుద్ధాత్మ** ఇవ్వబడి అంతరంగంలో దైవిక స్వభావం యొక్క వరం
- దేవుని దృష్టిలో నీతిమంతుడగుదువు
- దేవుని యెదుట నీతిమంతడవుగా తీర్చబడుదువు.
- దేవుని దృష్టిలో పరిశుద్ధపర్చబడుదువు (పరిశుద్ధునిగా చేయబడుదువు 1 కొరి 1:2)
- పాపపు మరియు మరణపు శక్తినుండి విడిపింపబడుదువు
- పాపపు మరణములో నుండి నిత్యజీవమును కల్గియుండుటకు వెళ్లెదవు.

ఈ మార్పులు చాలా నిజమైనవి మరియు క్రైస్తవులు ఎలా ఆలోచించవలెనో మరియు జీవించవలెను అని శక్తివంతంగా ప్రభావితం చేస్తాయి. కాని ఈ మార్పులు ఒక వ్యక్తిలోని స్వతహాగా ప్రభావితం చేయవు కాబట్టి, ప్రతి క్రైస్తవుడు ఒక నిర్ణయంను చేసుకొనవలెను. నీవు చూస్తున్నది మరియు భావిస్తున్నది. నీవు నమ్మెదవా ("గీ, నేను నీతిమంతుడనని లేక పరిశుద్ధుడని భావించను వంటివి") లేక దేవుడు, ఆయన వాక్యములో ఏమి చెప్పుచున్నాడో నీవు నమ్మెదవా ? క్రైస్తవులుగా,.... "విశ్వాసము ద్వారా గాని దృష్టితో జీవించటంకాదు" (2కొరి 5:7) అని నేర్చుకోవాలి. దేవుడు ఏది చెప్పుచున్నాడో దాని నమ్మే జీవితం కల్గియుండటం ఒక మంచి క్రైస్తవ జీవితమునకు అవసరము. ఉదాహరణకు, దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాను అని చెప్పితే, నీవు ప్రేమించబడుతున్నట్టుగా అనిపించకపోయినా దేవుని ప్రేమ నిజము. నీవు క్రీస్తులో ఉండుటకొరకు ఏమిచేసినో మరియు నీ గురించి ఏమి ఆలోచించుచున్నాడో అనే దానికి కూడా ఇదే వర్తిస్తుంది. నీవు ఆ రీతిలో భావించక పోయిననూ, దేవుడు నిన్ను నీతిమంతునిగా, పరిశుద్ధునిగా (పరిశుద్ధుడు) చేసెను మరియు నీతిమంతునిగా తీర్చెను.

**అతడు / ఆమె చేసే సత్ క్రియలవలన ఒక రక్షింపబడిన వ్యక్తిని చెప్పగలమని నేను విన్నాను.**
**I have heard that you can tell a saved person by the good works that he or she does.**

నీవు రక్షింపబడినప్పుడు, నీవు దేవుని కుటుంబంలోనికి తీసుకురాబడినావు నీవు దేవుని బిడ్డవై, తిరిగి జన్మించి మరియు **పరిశుద్ధాత్మతో ముద్రించబడితివి.** అయినప్పటికి, నీ ప్రవర్తన సాధారణంగా సరైన రీతిలో మార్పు చెందదు. రక్షింపబడినపుడు, అతని జీవితంలో దేవుడు అద్భుతమైన మార్పు కలిగించెనని అప్పుడప్పుడు ఎవరోఒకని నుండి వింటాము. ఉదాహరణకు, ఒక త్రాగుబోతు వెంటనే అవ్యసనమును, త్రాగుబోతు తనమును విడిచిపెట్టవచ్చు. అయివంటి కార్యములు అప్పుడప్పుడు జరుగును, కాని అది మినహాయింపు కాని నియమంకాదు. దైవిక ప్రవర్తనను గురించి దేవుడు జాగ్రత్తతో కూడిన సూచనలను ఇచ్చును. అబద్ధమాడవద్దని, మోసం చేయవద్దని లేక దొంగిలించవద్దని బైబిలు చెప్పుచున్నది. నీవు వ్యభిచరించవద్దని అది ఆజ్ఞాపిస్తున్నది. ద్వేషమును మరియు ప్రతీకారమును విడిచిపెట్టి దానికి బదులుగా పసహనమును దయను మరియు ప్రేమను కలిగియుండునని చెప్పుచున్నది. దాతృత్వం కొరకు మరియు **ప్రార్థించుమని** చెప్పుచున్నది నీవు దైవిక జీవితంలను జీవించుటకు బైబిల్ ఇంకా అనేక విషయములను చెప్పుచున్నది. దేవుని ఆజ్ఞలను గైకొనుటకు మరియు క్రైస్తవునిగా జీవించుటను, నేర్చుకొనుటకు, సయమము సాధన మరియు క్రమశిక్షణ పడుతుంది. దీనిని దృడపరుచుటకు అనేక వచనములు కలవు. మనము రెండింటిని చెప్పుదము.

**గలతీ 5:16 మరియు 17**

(16). నేను చెప్పున దేమనగా, ఆత్మానుసారముగా నడుచుకొనుడి అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు.

(17). శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మేరేవి చేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు.

**రోమా 12:2**

మీరు ఈ లోక మర్యాదను అనుసరించపక, మీ మనస్సు మారి **రూపాంతరము** పొందుడి...

దేవునికి విధేయత కల్గియుండుటకు మరియు ఆయన చెప్పుచున్నది చేయుట కొరకు నీ మనస్సు నీవు చేసుకోవాలి. నీవు ఆవిధంగా చేయకపోతే "నీ పాప స్వభావపు ఆశల..."ను వినెదవు. అప్పుడు దేవుని ఆశీర్వాదములనుండి తప్పిపోవుదవు. దేవుని ఆజ్ఞలను గైకొనటము ఎల్లప్పుడు సులభం కాదు. గొప్ప అపొస్తులుడైన పౌలు కూడా అప్పుడప్పుడు ఆయన యొక్క పాపపు స్వభావంతో పెనుగులాడిన కష్టసమయమును కల్గియున్నాడు (రోమా 7:14-20). నీవు దేవుని ఆజ్ఞలను నెరవేర్చులలో ఎల్లప్పుడూ విజయమును సాధించలేకపోవచ్చు. గాని నీవు నీ చేతనైనంత మట్టుకు చేయాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఇప్పుడు నీవు క్రీస్తు కొరకు చేసిన కార్యములను బట్టి తీర్పు దినమందు ప్రతిఫలము పొందెదవు. శరీర స్వభావమును మార్చుకొనుట నీ విధి. దేవుడు సహాయం చేయును, కాని నీవు సహాయం చేయకుండా ఆయన చేయలేడు. చాలా మంది క్రైస్తవులు శరీర స్వభావపు క్రైస్తవులుగా ఉండిపోవుటకు కారణమేమిటంటే, వారు ఎన్నడూ వారి శరీరముతో యుద్ధము చేయుటకు నిశ్చయించుకొనలేదు మరియు వారి శరీరమును దేవుని వాక్యమునకు విధేయతతో లోపరుచుట కొరకు తీసుకొనిరాలేదు. ఇటువంటి శరీరానుసార క్రైస్తవులు రక్షింపబడినప్పటికిని, వారు విశ్వాస యేతరులు వలె జీవించుచున్నారు.

**తదుపరి జీవితం ఏమిటి అని బైబిల్ చెప్పుచున్నదా ?**

**Does the Bible say what the next life will be like ?**

అది నిశ్చయంగా చెప్పుచున్నది. దురదృష్టకరమేమిటంటే, చాలా క్రైస్తవ సంఘములలో, బైబిల్‌లో భవిష్యత్ గురించి దేవుడు ప్రత్యక్ష పర్చిన సత్యమును చాలా భాగము వరకు దాచి పెట్టడం సాంప్రదాయంగా కలదు. భవిష్యత్ గురించి తెలుసుకొనుట అనేది, రక్షింపబడాలనే ఆశను ప్రేరేపించుట భవిష్యత్ గురించి ఉద్దేశించబడినది, మరియు రక్షింపబడినవారు దేవునికి విధేయత చూపాలనే ప్రేరణ కొరకు ఉద్దేశించబడింది.

రక్షింపబడినవారు **"నిత్యము పరలోకంలో గడిపెదరు"** అని అనేకమంది క్రైస్తవులు నమ్ముచున్నారు మరియు అస్థలము ఆకాశములో ఎత్తుగా ఉండేది అని నమ్ముచున్నారు. ఇది చేసు మరియు బైబిల్ యొక్క స్పష్టమైన బోధను విభేదిస్తుంది. ఒక శ్రేష్టమైన బైబిల్ వచనంలో చేసు చెప్పెను.

"...సాత్వికులు భూమిని స్వతంత్రించుకొందురు" (మత్తయి 5:5)

ప్రజలు జీవించుట కొరకు మరియు ఆనందించుట కొరకు **దేవుడు భూమిని చేసెను.** బైబిల్ చెప్పుచున్నదేమిటంటే, భవిష్యత్‌లో పాడైన ఈ భూమి స్థానములో నూతన భూమి ఉంచబడును అని రక్షింపబడిన వారందరూ పరలోకంలో జీవించుటకు వెళ్లినట్లయితే దేవుడు "నూతన భూమి"ని కల్గించుటకు అర్థము ఉండదు. మనము ఇప్పుడు జీవిస్తున్న ఈ భూమి నాశనం చేయబడుతుంది కనుక భవిష్యత్‌లో దేవుడు నూతన భూమిని చేయవలెను.

భవిష్యత్ భూమి మీద జీవితం గురించిన కొన్ని విషయములను బైబిల్ చెప్పుచున్నది.

- నిత్య రాజ్యములో మెస్సియా పరిపాలన చేయును (దాని 2:44, 7:13 మరియు 14; ప్రకటన 22:3-5)
- యెరూషలేం నుండి దావీదు సింహాసనము మీద మెస్సియా పరిపాలించును (యెషయా 9:7)
- దుష్టులు నాశనమగుదురు సాత్వికులు భూమిని స్వతంత్రించుకొందురు (కీర్తన 37:9-11; యెహె 37:11 మరియు 12; దాని 12:2 మరియు 3; జెఫన్యా 3:8-12; మలాకీ 4:1)
- రక్షింపబడిన వారు దేవుని యెరుగుదురు (యెషయా 11:9); యిర్మియా 31:33 మరియు 34; యెహె 11:18-20; 1 కొరి 13:12)

- భూమి మీద న్యాయముండును (యెషయా 2:4, 9:6 మరియు 7, 11:1-5, 32:1,2,5,16 మరియు 17, యిర్మీయా 23:5 మరియు 6, 33:15)

- యుద్ధము ఉండదు (యెషయా 2:4, 9శ4-7; హోషెయా 2:18; మికా 4:3 మరియు 4; జకర్యా 9:9-11)

- ప్రజలు రోగమునుండి వ్యాధి నుండి **స్వస్థపర్చబడుదురు** (యెషయా 29:18, 32:3 మరియు 4, 33:24, 35:5 మరియు 6; యిర్మీయా 33:6; మలాకీ 4:2)

- ప్రజలు క్షేమముగా జీవించుదురు (యెషయా 11:6-9, 32:18, 54:14-17, 69:15-18, 65:17-25; యిర్మీయా 23:4-6, 33:6; యెహె 28:26, 34:25-31; మికా 5:4 మరియు 5; జెఫన్యా 3:13-17

- నేల స్వస్థపర్చబడును మరియు ఏడారులు వికసించును (యెషయా 32:15, 35:1,2,7 41:18-20, 44:3, 51:3)

- ఆహార సమృద్ధి ఉండును (యెషయా 25:6, 39:23-26; యిర్మీయా 31:5, 11-14; యెహె 47:1-12; హోషెయా 2:21 మరియు 22; యెవేలు 2:19-26, 3:18; ఆమోసు 9:13

దేవుడిచ్చే భవిష్యత్ జీవితం ఒకే ఆహారము ఆనందము మరియు సహవాసము రోగములేని యుద్ధము లేక వివాదము లేని అన్యాయం లేని జీవితంను, భుజించగలిగిన దానికంటే ఆహారము మరియు ఒకరినొకరూ ఎల్లప్పుడు ఆనందించి మరియు ఉద్దేశ్యపూర్వకమైన చురుకుదనం గల లోకమును ఊహించటము కష్టతరము గాని క్రైస్తవులు అటువంటి జీవితంను ఆనందించుటను పొందుకొనెదరు - నిత్యము.

ఈ లోకములో ఎల్లప్పుడూ నీకు అవసరమైన దానిని దేవుడు ఇచ్చుచున్నాడు, కాని పొందుకొనినట్లుగా కేవలము కనిపించ జాలదు. కాని దానిని పొందుకొనుటకు చేయవలసిని దంతా యేసుక్రీస్తు ద్వారా ఆయన ఉచిత రక్షణ వరమును స్వీకరించుటయే దేవుని వరమును నీ నుండి వెళ్లిపోనివ్వకు, నీకు ఎల్లప్పుడు కావలసిని దానిని మరియు ఈ జీవితంలో పొందుకొలేనిదానిని పోగొట్టుకోవద్దు. యేసు ప్రభువు అని నీ నోటితో ఒప్పుకో - దానిని బిగ్గరగా చెప్పు - యేసు క్రీస్తు **మరణమునుండి లేపెననే** బైబిల్ సాక్ష్యమును విశ్వసించు.

**నిత్యజీవమనే దేవుని వరమును స్వీకరించకుంటే నాకేమి జరుగును ?**
**What happens to me if I do not accept God's gift of eternal life ?**

బైబిల్ చెప్పుచున్నది. "పాపమువలన వచ్చు జీతము మరణము" (రోమా 6:23) జీవించిన ప్రతివ్యక్తిని యేసుక్రీస్తు **తీర్పు తీర్చును** ఆయన రక్షణ అనే ఉచిత వరమును స్వీకరించిన వారందరు నిత్య జీవమును పొందెదరు. అయినప్పటికిని, తరువాతి జీవితంలో ఖచ్చితంగా వారు ఏమిపొందురుదో నిర్దేషించుట కొరకు, ప్రతిఫలం పొందుట కొరకు లేక ఈ జీవితంలో చేసిన క్రియలను బట్టి క్రమశిక్షణ పొందుట కొరకు తీర్పు తీర్చబడెదరు (2కొరి 5:19; కొలస్సి 3:23-25; 1థెస్స 4:6; 2తిమో 2:12; 1యోహాను 2:28) ఆయనను గురించి విననివారు, క్రీస్తును అంగీకరించని వారు, ఆయన జ్ఞానము మరియు వారి క్రియలను బట్టి నీతిమంతులుగా తీర్పు తీర్చబడెదరు. క్రీస్తును తృణీకరించినవారు మరియు వారి పాపములో మరణించినవారు **అగ్నిగుండము** లోనికి త్రోయబడి కాల్చబడుదురు (ప్రకటన 20:15) కాబట్టి ఎంపిక ఏమిటంటే క్రీస్తులో నిత్యజీవపు వాగ్దానమును స్వీకరించటము క్రీస్తు కార్యమునకు బదులుగా నీ కార్యములను బట్టి తీర్పు తీర్చబడటము కాని, నీ పాపమునకు కలుగు జీతము అయిన నిత్యమరణము యొక్క అపాయమునకు నీవు కల్గియున్నావు.

జూదము మరియు చీటీ ఆటలు (లాటరీలు) ఈ రోజు లోకములో సర్వసాధారణమైనవి, విషమ పరిస్థితులు ఎప్పుడు వారికి విరోధంగా వచ్చునో అని ప్రజలు తెలుసుకొనుచున్నారు. నిత్యజీవమును "నిశ్చయమైన విషయం"గా ఎలా చేసుకోవాలో దేవుడు చెప్పియున్నాడు. జూదము ఆడుచు, వారి అజ్ఞానము తీర్పుదినమందు వారిని కాపాడును అని అనుకొనే కొంతమంది ప్రజలు ఉన్నారు, కాని ఇది ఒక చెడ్డ పందెము. నీవు వెదికితే, కనుగొనెదవని దేవుడు స్పష్టం చేయుచున్నాడు. కావునా కొద్దిగా

వినినవాడు, తన స్వంత మార్గములో వెళ్లుటకు నిర్ణయించుకొను వానికి తీర్పు సమయమందు సరిగా సాగదు. క్రీస్తు యొక్క జీవితంను మరియు కార్యమును అంగీకరించుటకైనా లేక తృణీకరించుటకైన నీవు నిర్ణయించుకోవాలి. ఆయనను అంగీకరించుట కొరకు అన్ని కారణములు కలవు మరియు ఆయనను తృణీకరించుటకు ఏ మంచి కారణమును లేదు. జీవమునకు బదులుగా మరణములు ఎవరైనా ఎందుకు ఎంచుకోవాలి ?

రక్షింపబడని వ్యక్తి నిత్యము దహించి వేయబడునని క్రైస్తవ్యంలో సాధారణ బోధ ఉంది, కాని అది సత్యము కాజాలదు, అప్పుడు ప్రతి ఒక్కరూ నిత్యజీవమును కల్గియుంటారు (ఆల్‌బైట్ యొక్క తక్కువ శ్రేష్టత) రక్షింపబడిన వారు మాత్రమే నిత్య జీవమును కల్గియుంటారు. అని బైబిల్ చెప్పుచున్నాది. దుష్టులు వారి పాపజీవితమైన **మరణమును** పొందుకొనెదరు. దుష్టులు నాశనం చేయబడుదురు అని, అదేవిధంగా నాశనం చేయబడి కాల్చివేయబడుదురని అనేక వచనములు కలవు. దుష్టులు నిత్యము కాల్చివేయబడుచుందురని అసలు వాక్యంలో వచనములు చెప్పుచున్నట్టు కనిపించినా, కొంతమంది కాల్చబడుటకు ఎక్కువ సమయము పట్టవచ్చునని దీని అసలైన అర్ధము. ఒక విషయమును హెచ్చుగా చెప్పటము బైబిల్ సంస్కృతిలో సాధారణము. ఉదాహరణకు క్రీస్తు చెప్పెను.

"....పాపము చేయుటకు నీ కన్నునిన్ను ప్రేరిపించిన యెడల దానిని పెరికి వేయుము...." (మత్తయి 18:9) ఆయన చెప్పినాడు. ఎవరైనా ఆవిధంగా చేసిన యెడల ఆయన భయం చెందును. పాపమునకు ముగింపు పెట్టుటను తీక్షణంగా తీసుకొనుమని చెప్పుటకు అలాగున క్రీస్తు చెప్పెను. కొంతమంది దుష్టులు సంపూర్తిగా దహించబడటానికి ముందు కాల్చబడే సమయముందును అది వారికి నిత్యత్వము వలె కనిపించును. (అధిక ధ్యానము నిమిత్తము, **మరణము తరువాత జీవం కలదా** చదవండి)

బైబిల్ దేవుని వాక్యమై **దానికి అదే విభేదించుకోదు.** ప్రజలు నిత్యము కాల్చబడుదురు. అని కొంతమంది ప్రజలు చేసే కొన్ని వచనముల వ్యాఖ్యానము, రక్షింపబడని వారు నాశనము అగుదురు అని స్పష్టం చేసే అనేక వచనముల వెలుగులో అర్ధము చేసుకొనబడాలి. దుష్టులు బుగ్గిపాలగుదురు అని చెప్పే మలాకీ 4:1 అనేది స్పష్టమైన బోధకు ఒక ఉదాహరణము. అగ్ని కీలలోనే మరణించుటకు ఏ కారణము లేదు. నీవు ఎల్లప్పుడు కలలు కనే జీవితమును నూతన భూమి మీద నీవు జీవించగలవు. కావునా క్రీస్తును నీ ప్రభువునిగా మరియు రక్షకునిగా ఎందుకు అంగీకరించకూడదు ?

**యేసుక్రీస్తు మరణము నుండి లేచెననే ఆలోచన మరియు బైబిల్ "సత్యము" అన్న అభిప్రాయము నేను నమ్ముటకు కష్టతరముగా ఉంది. ఇప్పుడు నేను ఏమి చేయాలి ?**

**The ideal that Jesus Christ was raised from the dead and the concept that the Bible is "The Truth" are hard for me to believe. What do I do now ?**

వెదుకుతూ ఉండు నీవు అడిగిన యెడల జవాబు పొందుకొనెదనని దేవుని వాగ్దానము. ఇది ఒక చిన్న పుస్తకపు ప్రతి, ఇదిస్పష్టంగా అన్ని విషయములను ప్రస్తావించలేదు.

యేసుక్రీస్తు, పునరుత్థానము బైబిల్ యొక్క దోషరహితము మరియు నమ్మదగిన తనము మరియు అనేక అంశములపైన **మేము సాధనములను కలిగియున్నాము.**

నీ సందేహము నిమిత్తము భయపడవద్దు – దేవుడు లేదా. అనుమానము మరియు అనిశ్చయిత అనేవి అహంకారము మరియు కాఠిన్యము వంటివికావు. తోమా పునరుత్థానమును సందేహించినారు. కాని క్రీస్తు తోమాను తృణీకరించలేదు గాని దానికి బదులుగా తోమా నమ్మువిధంగా తన్నుతాను ప్రత్యక్ష పర్చుకొన్నాడు. నీవు నిజాయితీగా మరియు శ్రద్ధగా ఆయనను వెదికిన యెడల, ఆయనను నిశ్చయముగా కనుగొనుటకు దేవుడు సహాయం చేయును.

**ఈ పుస్తకపు ప్రతిలో చదివిన కొన్ని విషయములు అంతకు ముందు నెనెన్నడు చూడలేదు.**

**Some of the things I have just read in this booklet are things I have never seen before.**

నీవు అంతకు ముందు వినిన, వినకపోయిన సత్యము సత్యమే **ప్రార్ధనలతో** ప్రభువు యొద్దకు వెళ్ళండి మరియు జ్ఞాన యుక్తమైన తృష్ణతో దేవుని వాక్యమును చదవండి మరియు అది నిజముగా ఏమి చెప్పుచున్నదో నిజాయితీగా వెదకండి. రక్షింపబడుటకు మార్గము, నీవు రక్షింపబడినపుడు నీవు కలిగియుండునది ఏమిటి, నిత్యత్వంలో ఎక్కడ గడిపెదవని దేవుని వాక్యము చూపును. నీవు ఆశించనట్లయితే, లేఖనముల అన్వేషణలో స్పిరిట్ & ట్రూత్ ఫెలోషిప్ ఇంటర్ నేషనల్ / క్రిష్టియన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ నీకు సహాయపడుటకు సంతోషించును.